

ఎన్‌సిసి క్యాడెట్లకు అవగాహన

ప్రజాశక్తి -కందుకూరు

కందుకూరులోని ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం సదరమ్ సోమవారం ప్రారంభించారు. ఈ ప్రోగ్రామ్‌లో భాగంగా ఎన్.సి.సి క్యాడెట్లు ప్రవర్తన ఎలా ఉండాలి. క్రమశిక్షణ ఎలా ఉండాలి అనేదానిపై ప్రారంభకులు లెఫ్టినెంట్ కల్నల్ వి.మోహన్ వివరించారు. క్యాడెట్లకు అన్ని సౌకర్యాలు కల్పించిన ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజ్ యాజమాన్యం కరస్పాండెంట్ రామయ్యకు, ఎన్.ఎన్.సి ఆఫీసర్ హిమాన్షు ఎన్.సి.సి నిర్వాహకులు ఎస్.ఎన్. మీరావలికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్‌సిసి క్యాడెట్లకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పుష్కలంగా ఇసుక నిల్వలు : కలెక్టర్

ప్రజాశక్తి - నెల్లూరు

జిల్లాలో ఇసుక నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, మూడు ఇసుక యార్డుల్లో సుమారుగా 70 వేల టన్నుల ఇసుక అందుబాటులో ఉందని, సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేవని కలెక్టర్ ఓ ఆనంద్ పేర్కొన్నారు. సోమవారం జిల్లాలో ఇసుక నిల్వలు, సరఫరా తదితర అంశాలకు సంబంధించి కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్‌పి.జి.కృష్ణకాంత్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల అవసరాలకంటే ఎక్కువగా జిల్లాలో ఇసుక ఉందన్నారు. గత ఏడాది కంటే తక్కువ ధరకే ఇసుకను అందజేస్తున్నామన్నారు. ఒక టన్ను ఇసుక రూ.350లకు సరఫరా చేస్తున్నామన్నారు. జిల్లాలో ప్రతి నిత్యం సుమారుగా 3500 టన్నుల ఇసుక అవసరం ఉంటుందని, మన దగ్గర 4500 టన్నుల ఇసుక అందుబాటులో ఉందని దానిని 7 వేల మెట్రిక్ టన్నుల వరకు పెంచుతామన్నారు. కందుకూరులో ఇసుక యార్డును ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ నెల 15వ తేది నాటికి మరో నాలుగు ఒపెన్ రీచ్‌లను ప్రారంభించనున్నట్లు తెలిపారు. మినగల్లు, పడమటి కంభంపాడు, పల్లిపాడు, విరువూరు ప్రాంతాల్లో ఓపెన్ ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మన జిల్లాతోపాటు ప్రకాశం, బాపట్ల జిల్లాలకు ఇసుక సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో డిసిల్టేషన్ పాయింట్ల ద్వారా 2,26,198 టన్నులు, సెమి కన్వెక్ట్ రీచ్‌ల ద్వారా 13,03,500 టన్నులు, ఓపెన్ రీచ్‌ల ద్వారా 2,86,500టన్నులు మొత్తం కలుపుకొని 18,16,198 టన్నుల ఇసుక జిల్లా ప్రజలకు అందుబాటులోకి తీసుకోచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్, పక్కన ఎస్‌పి

టోల్ ఫ్రీ నెంబరు ఏర్పాటు

ఇసుక ఫిర్యాదులు, సమాచారం కోసం ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబరు ఏర్పాటు చేసిందన్నారు. 08612943569 నెంబరుకు సమాచారం అందజేయాలన్నారు. కార్పోరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో హెల్పిడెస్క్ సెంటర్, హెల్ప్ డెస్క్, కోఆర్డినేషన్ టీంను ఏర్పాటు చేశామన్నారు.

పటిష్ట నిఘా : ఎస్‌పి

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నూతన ఇసుక విధానం అమలు చేస్తుందని, ఈ విధానంలో అక్రమాలకు తావులేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.

ఇసుక ట్రాక్టర్లు సీజ్

ప్రజాశక్తి -గుడ్లూరు : మండలం నుంచి కావలి పట్టణానికి ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లు పోలీసులు సీజ్ చేశారు. మండలంలోని చేవూరు దగ్గర జాతీ రహదారి నుంచి ఇసుక రవాణా చేస్తున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు సోమవారం కాపుకాసి పట్టుకున్నారు.

బాపిరెడ్డి భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న ఎంఎల్‌ఎ శివప్రసాద్‌రెడ్డి

బాపిరెడ్డి అంత్యక్రియలు

ప్రజాశక్తి -గుడ్లూరు :గుడ్లూరు జెడ్‌పిటిసి కొరిసపాటి బాపిరెడ్డి అంత్యక్రియలు సోమవారం మండలంలోని గుండ్లపాలెంలో సోమవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి పలువురు రాజకీయ ప్రముఖులు హాజరై బాపిరెడ్డి భౌతికాయానికి పూల మూలలు వేసి నివాళులర్పించారు. నివాళి అర్పించివారిలో మాజీ జెడ్‌పిచైర్‌పర్సన్ కాటం అరుణమ్మ, దర్శి ఎంఎల్‌ఎ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, మాజీ మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి ఉన్నారు. జడ్పిటిసి సభ్యులు బాబిరెడ్డి మరణం తీరని లోటు అని మాజీ మంత్రి మహీధర్‌రెడ్డి పేర్కొన్నారు. అంత్యక్రియల్లో తోటి తోకల కొండయ్య పాజెర్ల సర్పంచి వెంకటేశ్వర్లు ఎంపిడిఒ వెంకటేశ్వర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇజ్రాయిల్ దాడులు అమానుషం : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు :గాజాలో ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులు అమానుషమని, ఆటవిక దాడులుగా తాము భావిస్తున్నామని, తక్షణమే కాల్పుల విరమణ ప్రకటించి ఘర్షణలకు స్వస్తి పలికి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని డాక్టరు రామచంద్రారెడ్డి భవన్‌లో వామపక్షపార్టీల విలేకర్ల సమావేశం నిర్వహించాయి. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ గత ఏడాది అక్టోబర్7 నుంచి ఇజ్రాయెల్ హమాస్ దాడికి ప్రతీకార దాడి పేరుతో ఇజ్రాయెల్ పాలస్తీనాపై విచక్షణ రహితమైన దాడులకు పాల్పడుతుందన్నారు. ఈ దాడులు అతి క్రూరంగా ఉన్నాయన్నారు. ఈ దాడుల ఫలితంగా సుమారుగా 42 వేల మంది అమాయకులు పాలస్తీనా ప్రజలు మరణించారన్నారు. నిజానికి ఈ దాడుల్లో 85 వేల మంది అమాయకులు మరణించి ఉంటారన్నారు. సిపిఐ నాయకులు దామా అంకయ్య మాట్లాడుతూ ఇజ్రాయెల్ చేస్తున్న దాడులను వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయని, పాలస్తీనాలో శాంతిని నెల కొల్పేందుకు ఐక్యరాజ్యసమితితోపాటు, అగ్రరాజ్యాలని చెప్పుకుంటున్న దేశాధినేతలు ముందుకు వచ్చి ఇరుదేశాలకు చెందిన నేతలతో శాంతి చర్చలు నిర్వహించి యుద్ధ విరమణకు కృషి చేసే అవకాశం ప్రజల ప్రాణాలను రక్షించాలని పిలుపు నిచ్చారు. సిపిఐ ఎంఎల్ నాయకులు మాట్లాడుతూ భారత ప్రభుత్వం లక్షలాది మంది మిలటరీని అడవులకు పంపి అణువణువు జల్లెడ పట్టి నక్సల్స్‌ను పట్టుకొని కోర్టుకు హాజరు పరచకుండా ఎన్‌కౌంటర్ల పేరుతో మారణహోమం సృష్టించడం క్షమించరాని నేరమన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్, సిపిఐ నాయకులు రామరాజు, సిరాజ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

మత్స్య ఉత్పత్తులను ప్రోత్సహించండి..

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్రంలోని సముద్ర తీరాన లభిస్తున్న ఆరోగ్యకరమైన ఆర్గానిక్ ఉత్పత్తులను ప్రజలు ఆదరించాలని, ఈ ఉత్పత్తులను ఇతర దేశాలకు ఎగుమతులు చేస్తున్నామని మేయర్ స్రవంతి జయవర్ధన్ అన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 5,6,7 తేదిలల్లో విఆర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన 3వ రాష్ట్ర ఆర్గానిక్ ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్స్యకార సంక్షేమ సమితి, జలనిధి ఫిషర్ మెన్ స్టేట్ ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా సముద్ర ఆహార ఉత్పత్తులకు జిల్లా వ్యాప్తంగా మంచి ప్రచారం లభించాలని ఆకాంక్షించారు. ఆరోగ్యాన్ని కాపాడుకొనేందుకు సముద్రపు ఆర్గానిక్ మత్స్య ఉత్పత్తులు ఎంతగానో దోహదపడుతాయన్నారు. ప్రజలందరికీ తెలిసే విధంగా ఈ ఫెస్టివల్ చేయడం ఆదర్శనీయమన్నారు.

మాట్లాడుతున్న మేయర్ పి స్రవంతి

యంత్ర పరికరాల వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి -కందుకూరు

కృషి విజ్ఞాన కేంద్రం, కందుకూరులో శాస్త్రవేత్తలు శ్రీ వివేక్ కామత్, డాక్టర్ వెంకటేష్ ఆధ్వర్యంలో మండలంలోని పలుకూరులో ఎస్.సి. మహిళల కోసం 'శ్రమ తగ్గించే పరికరాలపై' ఐదు రోజుల నైపుణ్యా భివృద్ధిపై శిక్షణ ప్రారంభించారు. మహిళలకు చిన్నపాటి వ్యవసాయ పరికరాలు పరిచయం చేయడం ద్వారా శారీరక శ్రమను తగ్గించడంతోపాటు వ్యవసాయ పనుల్లో ఉత్పాదకతను, సామర్థ్యాన్ని పెంచడంలో సహాయపడడం కోసం లక్ష్యంగా పెట్టుకొని ఈ కార్యక్రమం నిర్వహించినట్లు కృషి విజ్ఞాన కేంద్రం హెడ్, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ జి ప్రసాద్ బాబు వెల్లడించారు.

మాట్లాడుతున్న ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె రషీద్

నేడు వక్ఫ్ చట్ట సవరణపై సదస్సు : ఆవాజ్

ప్రజాశక్తి-నెల్లూరు

వక్ఫ్ చట్ట సరవరణలు.. దాని పరిణామాలు అన్న అంశంపై నేడు డాక్టరు జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, ఆ సదస్సుకు మేధావులు, ప్రజాసంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆవాజ్ జిల్లా కమిటీ కార్యదర్శి షేక్ రషీద్ పేర్కొన్నారు. సోమవారం డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్‌లో ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆవాజ్ జిల్లా కమిటీ నాయకులు మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టాన్ని సవరణ చేయాలని బిల్లును ప్రవేశపెట్టిందని, ప్రతిపక్ష ఒత్తిడితో ఆ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఆమోదం కోసం పంపించారన్నారు. ఆ కమిటీ ప్రజల నుంచి, సంస్థల నుంచి నామమాత్రంగా అభిప్రాయ సేకరణ చేసి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఇప్పటికే ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో దశల వారీ నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు. అందులో భాగంఆ రౌండ్ టేబుల్ సమావేశాలు, తహసీల్దారలకు వినతిపత్రాలు, కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఆవాజ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ రఫీ, జిల్లా కమిటీ సభ్యులు షేక్ చాంద్‌బాషా, నగర అధ్యక్షులు షేక్ ఫయాజ్, కమిటీ సభ్యులు షేక్ రియాజ్, ఎస్‌డి అమానుల్లా పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న అధికారులు

రైతులకు అవగాహన

ప్రజాశక్తి -ఉలవపాడు :మండలంలోని కరేడు సచివాలయం-1ఖఎ రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ శాఖ జిల్లా వనరుల కేంద్రం వారి ఆధ్వర్యంలో వరి, వేరుశనగ రైతులకు అవగాహన నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సహాయకులు సి.హెచ్ మారుతి దేవి, లక్ష్మీమాధవి పాల్గొని మాట్లాడారు. వరి పైరులో నారుమడి యాజమాన్యం, విత్తన ఎంపిక, విత్తన శుద్ధి గురించి పొలాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు సమగ్ర ఎరువు యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ విధానం మీద యాజమాన్య పద్ధతుల మీద రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి తిరుమల జ్యోతి, గ్రామ వ్యవసాయ సహాయ కులు వంశి కృష్ణ, జి మానస, ప్రియదర్శిని రైతులు పాల్గొన్నారు.

కోవూరు చక్కెర ఫ్యాక్టరీని పునరుద్ధరించాలి

ఇసుక డంపింగ్ యార్డుగా వినియోగించడం సరికాదు

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కోవూరు చక్కెర పరిశ్రమను (ది కోవూరు సహకార పంచదార కర్మాగారం) పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని, ఈ ఆలోచన మానుకోని ఇసుక డంపింగ్ యార్డుగా జిల్లా అధికారులు మార్చివేసి ఈ పరిశ్రమను ఆధారం చేసుకోని జీవనం సాగిస్తున్న చెరకు రైతుల, కార్మికుల, ఉద్యోగుల, రోజూవారీ కూలీల కడుపుకొట్టడం దారుణమని సిపిఎం కోవూరు మండల కమిటీ, చెరకు రైతుల సంఘం జిల్లా కమిటీలు డిమాండ్ చేశాయి. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రైతులు హాజరై కోవూరు చక్కెర పరిశ్రమకు సంబంధించిన సమస్యను వివరించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ 2019 ఎన్నికల ప్రచార సభల్లో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, 2024 ఎన్నికల ప్రచార సభల్లో ప్రస్తుత ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు కోవూరులో మూతవేయబడిన చక్కెర పరిశ్రమను తెరిపించి సహకార సంఘం ఆధ్వర్యంలో యధాతథంగా నడిపేందుకు చర్యలు తీసుకుంటామని హామీలు చేశారని గుర్తు చేశారు. గెలిచిన అనంతరం తాము చేసిన హామీలను నాయకులు విస్మరిస్తున్నారన్నారు. చక్కెర పరిశ్రమను పునరుద్ధరించేందుకు అవసరమైన నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలని, పరిశ్రమలో మరమ్మత్తులకు గురైన యంత్రాలను, బాగు చేసేందుకు పనికిరాని యంత్రాల స్థానంలో నూతన యంత్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. చక్కెర పరిశ్రమను పునరుద్ధరించిన అనంతరం మిగిలిన స్థలంలో వ్యవసాయాధారిత పరిశ్రమలను స్థాపించి స్థానిక యువతకు ఉపాధి కల్పించాలన్నారు. చెరకు పంట సాగుబడి చేసేందుకు రైతులకు అవసరమైన విత్తనం సరఫరా చేయాలని కోరారు. పంట సాగుబడి చేసేందుకు రైతాంగానికి ఏడాది సమయం ఇచ్చి అంతలోగా పరిశ్రమను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమను పునరుద్ధరించిన అనంతరం మొలాసిస్, ఇథనాల్ విద్యుత్ ఉత్పత్తికి కావాల్సిన సదుపాయాలు కల్పించాలన్నారు. జిల్లా అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి పరిశ్రమ ఆవరణలో ఇసుక డంపింగ్ యార్డుగా వాడటాన్ని నిలుపుదల చేయాలన్నారు. పరిశ్రమకు చుట్టు ప్రక్కల సుమారు 20 మైళ్ల దూరంలోపు సారవంతమైన భూమి, నీటి వసతి, రవాణా సౌకర్యాలు కలిగి ఉండి ఫీజ్‌బులిటీ ఉన్నందున పరిశ్రమను పునరుద్ధరించాలని కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపి చెరకు రైతు సంఘం జిల్లా కమిటీ కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు, ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు, జిల్లా కార్యదర్శి ఎం.పుల్లయ్య, కోవూరు మండల సిపిఎం కార్యదర్శి జి.శేషయ్య, మండల కమిటీ సభ్యులు జి.బుజ్జయ్య, బి.పెద్దబ్బయ్య, జి.సురేష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.వి.వి ప్రసాద్,ఏపి రైతు సంఘం నాయకులు పులిగండ్ల శ్రీరాములు, మూలి వెంగయ్య పాల్గొన్నారు.

కలెక్టర్‌తో చర్చిస్తున్న నాయకులు

దీక్షలు చేస్తున్న ఆశా వర్కర్లు

కొనసాగుతున్న ఆశా వర్కర్ల రిలే దీక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు :రావులకొల్లు సర్పంచి ఒత్తిళ్లకు తలొగ్గి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తొలగించిన ఆశా వర్కర్ పందిటి విజయ మ్మను తక్షణం విధుల్లోకి తీసుకోవాలని, రాజకీయ నాయకుల వేధిం పుల నుంచి ఆశా కార్యకర్తలను కాపాడాల ంటూ శాంతియుతంగా నిరసన కార్యక్ర మాలు చేస్తున్న ఆశా వర్కర్లపై అధికారులు బెదిరింపు చర్యలను విడనాడాలని, ఆశా కార్యకర్త పందిటి విజయమ్మను విధుల్లోకి తీసుకోవాలని ఎపి ఆశా వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.ఆశా వర్కర్లు కలెక్టరేట్ ఎదుట చేస్తున్న రిలే దీక్షలు సోమవారం నాటికి నాలుగో రోజుకు చేరాయి. ఆశా కార్యకర్తలు చేస్తున్న రిలే దీక్షలకు ఐద్వా జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలిపింది. దీక్షా శిబిరానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.వి.వి. ప్రసాద్, ఐద్వా జిల్లా కమిటీ కార్యదర్శి షేక్ మస్తాన్‌భీ పాల్గొని ప్రసంగించారు వారు మాట్లాడుతూ ఎటువంటి ఆరోపణలు లేకుండా పనిచేస్తున్న ఆశా వర్కర్ పందిటి విజయమ్మపై ఆ ప్రాంత సర్పంచ్ రాజకీయ వేధింపులకు గురిచేయడం దారుణమన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చిరుద్యోగులపై రాజకీయ వేదింపులు అధికమైపోతు న్నాయన్నారు. ఈ వ్యవహారంపై జిల్లా మంత్రులు, స్థానిక శాసనసభ్యులు కల్పించుకోని ఆశా వర్కర్‌కు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్స్ యూనియన్‌జిల్లా కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, ఐద్వా జిల్లా అధ్యక్షులు టి.శివకుమారి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు టి.మాల్యాద్రి, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు శేషయ్య, అల్లాడి గోపాల్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు కె.విజయలక్ష్మి, మధుసూదన, భాగ్యలక్ష్మి, అరుణ, మేరీ, లక్ష్మి పాల్గొన్నారు.

బి.ఇడి సెమిస్టర్ పరీక్షల్లో

వన్‌టైమ్ ఆపర్చునిటీ కల్పించాలి

'విఎస్‌యు' ఉపకులపతికి విద్యార్థి సంఘాల సమాఖ్య విజ్ఞప్తి

ప్రజాశక్తి -వెంకటాచలం

త్వరలో జరగనున్న బి.ఇడి సెకండ్ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలతోపాటు వన్‌టైమ్ ఆపర్చునిటీ కింద ప్రీవియస్ విద్యార్థుల సౌకర్యార్థం 2015 నుంచి 2022 మధ్య అడ్మిషన్ పొంది సబ్జెక్టులు మిగిలిపోయిన వారు పరీక్షలు రాసుకునేందుకు అవకాశం కల్పించాలని విద్యార్థి సంఘాల సమాఖ్య(జెఎసి) విక్రమ సింహపురి యూనివర్శిటీ ఉపకులపతి ఎస్ విజయ్ భాస్కరరావును విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ (టిఎన్ ఎస్‌ఎఫ్), భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ), అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎఐఎస్‌ఎఫ్) విద్యార్థి సంఘాలతో కూడిన సమాఖ్య (జెఎసి) నాయకులు సోమవారం ఉపకులపతి ఎస్. విజయభాస్కరరావును కలిశారు. ఇప్పటి వరకూ జరిగిన సెమిస్టర్ 1, సెమిస్టర్ 3, సెమిస్టర్ 4 పరీక్షలకు వన్‌టైమ్ ఆపర్చునిటీ కింద అవకాశం కల్పించారని, అదేవిధంగా త్వరలో జరగనున్న బి.ఇడి సెకండ్ సెమిస్టర్ పరీక్షలో వన్‌టైమ్ ఆపర్చునిటీ కింద 2015 నుంచి 2022 వరకూ కల్పించాలని కోరారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సుదీర్ఘ కాలం తర్వాత ఉపాధ్యాయ నియామకాలకు సిద్ధమైందని, త్వరలో డిఎస్‌సి నోటిఫికేషన్ ఇవ్వనుందని తెలిపారు. అందువల్ల 2015 నుంచి 2022 వరకు వన్‌టైమ్ ఆపర్చునిటీ కింద అవకాశం కల్పిస్తే ఒకటి, అర సబ్జెక్టులు మిగిలిపోయిన వారు రాసుకుని ఉపాధ్యాయ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అందువల్ల విద్యార్థుల మేలు కోరి వన్‌టైమ్ ఆపర్చునిటీ కింద 2022 వరకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఉపకులపతి విజయ భాస్కరరావు సానుకూలంగా స్పందించారు. తనకు విద్యార్థుల సాధక, బాధలు తెలుసునని, వారి మేలు కోసం వన్‌టైమ్ ఆపర్చునిటీ కింద 2022 వరకు అవకాశం కల్పి స్తామని హామీనిచ్చారు. దీంతో విద్యార్థి సంఘాల నాయకులు ఉపకులపతికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఎన్ వెంకటాద్రి, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకులు,మహేష్, అరుణ్‌కుమార్ కిరణ్, ఎఐఎస్‌ఎఫ్ నాయకులు మస్తాన్,

ఉపకులపతి ఎస్ విజయ భాస్కరరావుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం

ప్రజాశక్తి-నెల్లూరు :రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా బాధితుల నుంచి స్వీకరించిన విజ్ఞప్తులను పూర్తి స్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ అధికారులను, సిబ్బందిని అదనపు కమిషనర్ శర్మద కోరారు. సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అధికారులను, సిబ్బందిని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ బాధితులను ంచి స్వీకరిస్తున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా సమస్యను అర్థం చేసుకొని నిర్ణీత సమయంలో పరిష్కారం చూపాలన్నారు. రెవెన్యూ విభాగానికి సంబంధించిన రెండు ఫిర్యాదలు, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించిన ఫిర్యాదులు 10, టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి 6, పబ్లిక్ హెల్త్ విభాగానికి సంబంధించి 2, హౌసింగ్ విభాగానికి సంబంధించి 4, మొత్తం 24 మంది బాధితుల నుంచి పిర్యాదులను స్వీకరించామన్నారు. నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ ఎస్‌ఈ రాంమోహన్, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ చైతన్య, సిటీ ప్లానర్ కృష్ణకిషోర్, మేనేజర్ ఇనాయతుల్లా, ఇతర విభాగాల అధికారులు, సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు. ఎస్‌పి కార్యాలయంలో.. నగరంలోని ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్‌పి జి.కృష్ణకాంత్ పాల్గొని బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బాధితుల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను నిశితంగా పరిశీలించి చట్టపరమైన న్యాయం చేస్తామన్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి బాధితులు విచ్చేసి తమ సమస్యలను పోలీసు అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని కోరుతూ 97 వినతులు అందజేశారన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగావకాశాలు కల్పిస్తామని నమ్మబలికి లక్షల్లో నగదు తీసుకోని నకిలీ నియామకపత్రాలు అందజేసి మోసం చేశారంటూ ఫిర్యాదు చేశారన్నారు. నకిలీ పత్రాలు చూపించి స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేశారని, ధాన్యం కొనుగోలు చేసి నగదు రైతుకు అందజేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ, అధిక కట్నం తీసుకురావాలంటూ అత్తామామలు వేదింపులకు గురిచేస్తున్నారంటూ ఓ మహిళ ఫిర్యాదులు చేశారన్నారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోని బాధితులకు న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ డిఎస్‌పి జి.శ్రీనివాసరావు, డిసిఆర్‌బి సిఐ సుబ్బారావు, ఎస్‌బి-2 సిఐ బి.శ్రీనివాసరెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న ఎస్‌పి

ఆర్‌డిఒకు అభినందనలు

ప్రజాశక్తి-నెల్లూరు :ఆర్‌డిఒగా బాధ్యతలు స్వీకరించిన నాగ సంతోష అనూషను గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. సోమవారం నగరంలోని ఆర్‌డిఓ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాగ సంతోష అనూషను కలిసిన రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా కమిటీ పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ నాగశేఖర్, అసోసియేషన్ అధ్యక్షులు పి.అశోక్‌కుమార్ రెడ్డి, జిల్లా కార్యదర్శి దారా రమణయ్య, డివిజన్ అధ్యక్షులు ఎన్.నాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాజు చలపతి, అనీల్, అజయ్,రాజేశ్వరి,నాగేశ్వరి, అరుణ, పెంచలరావు, హరిబాబు, సర్వేశ్వరరావు, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డిఒకు అభినందనలు తెలుపుతున్న నాయకులు

ఆర్‌డిఒకు అభినందనలు

ప్రజాశక్తి-కావలి : కావలిలోని వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్.బాషా ఆధ్వర్యంలో ఇటీవల ఆర్‌డిఒగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన ఎం.వంశీకృష్ణను స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, మర్యాద పూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు, శుభాభినందనలు తెలియజేశారు. తదుపరి వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులను, ఆర్.డి.ఒ.కు పరిచయం చేసి, వారు చేస్తున్న వివిధ విభాగాల్లో, పేద, బడుగు, బలహీన, వర్గాలవారికి, దాతల సహకారంతో చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు తెలియజేశారు. విద్యార్థులకు విద్య వల్ల కలిగే ప్రయోజనాలు, వారిపాత్ర, విద్యార్థినులకు, బాల్యవివాహాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మీద కల్పిస్తున్న అవగాహన కార్యక్రమాల గురించి, సవివరంగా తెలియజేశారు. ఆర్.డి.ఒ. సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు షేక్.బాషా, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఎం.వి.ప్రసాద్ రావు, ఆపద్భాంధవ సేవా ట్రస్ట్ ఎంవి మధుసూదన్ రావు, సంయుక్త సేవాసంస్థ జి.సురేంద్ర, పిఎంపి ఉపాధ్యక్షులు వంటేరు.మస్తానయ్య, టైం టు హెల్ప్ ఎస్.రమేష్, జాగో సంస్థ షేక్.జమీర్, గుడ్‌మెన్ సేవా ట్రస్ట్ బ్రహ్మయ్య, ఘంటసాల రామచంద్రయ్య, తదితరులున్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్ : ఆత్మకూరు డివిజన్ పరిధిలోని తెలుగునాడు విద్యుత్ ఎంప్లాయిస్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. తెలుగునాడు ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి డిస్కం అధ్యక్షులు ఎం.రమేష్, ఆధ్వర్యంలో డివిజన్ కార్యదర్శిగా కె.వి.ఈశ్వర్ ప్రసాద్, అధ్యక్షులుగా ఎస్.వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎం.కొండయ్య, డివిజన్ అడ్వైజర్‌గా కె.సుబ్బారావులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు నుండి విచ్చేసిన డిస్కం ప్రెసిడెంట్ తెలుగునాడు విద్యుత్ ఉద్యోగస్తుల యూనియన్ కార్యదర్శి ఎం.రమేష్ తెలుగునాడు జిల్లా అధ్యక్షులు ఎన్‌వి ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహమ్మద్‌అలీ, డివిజన్ పరిధిలోని యూనియన్ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలుగునాడు విద్యుత్ యూనియన్ డివిజన్ కార్యదర్శి కె.వి.ఈశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ ఆత్మకూరు డివిజన్ పరిధిలోని అందరి సహకారంతో తనను, ఇతర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. డివిజన్ పరిధిలోని విద్యుత్ ఉద్యోగస్తులందరి సహకారంతో వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి తాము కృషి చేస్తామన్నారు.

వార్డు మెంబర్లకు శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని గ్రామ ఉపసర్పంచ్, ఇద్దరూ వార్డు మెంబర్లకు అక్టోబర్ 9, 10 తేదీలలో శిక్షణ తరగతులు జరుగుతాయని ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒ ఎస్‌కె.మస్తాన్ సోమవారం తెలిపారు. ఈ శిక్షణా తరగతులకు పంచాయతీ కార్యదర్శులు, ఒక మహిళ వార్డు మెంబర్ పాల్గొనాలని ఆయన తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు శిక్షణ తరగతులు జరుగుతాయని ఆయన తెలిపారు. రెండు గ్రూపులుగా రెండు రోజులు పాటు శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు. 9న అనంతసాగరం, మంచాలపల్లి, లింగంగుంట, బెడుసుపల్లి, రేవూరు, మినగల్లు, కొత్తపల్లి, శంకరనగరం, ఇనగలూరు, దేవరాయపల్లి బిట్-1, వెంగంపల్లి, 10న బొమ్మవరం, గుడిగుంట, చిలకమర్రి, కామిరెడ్డిపాడు, మంగుపల్లి, గౌరవరం, వరికుంటపాడు, ముస్తాపురం, పాతాళపల్లి, ఉప్పలపాడు, సోమశిల గ్రామాలు పాల్గొనాలని ఆయన తెలిపారు.

'ఎంఎస్‌ఆర్'లో అడ్మిషన్లు ప్రారంభం

ప్రజాశక్తి-కావలి : 2024-25 విద్యా సంవత్సరంలో డిగ్రీలో ప్రవేశానికి గానూ కావలి ఎం.ఎస్.ఆర్. డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ టి.ఉమ ప్రకటనలో తెలిపారు. అందుకోసం విద్యార్థులు అక్టోబరు 7 నుండి 9వ తేదీ వరకు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలతో కళాశాలలో సంప్రదించాలని కోరారు. స్పాట్ అడ్మిషన్లు పొందిన వారికి హాస్టల్ వసతి, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ప్రభుత్వం నుంచి లభించనని తెలిపారు. మరింత సమాచారం కోసం ప్రిన్సిపాల్ ఎం.ఎస్.ఆర్. డిగ్రీ కళాశాల 7989526149, 9247421363, 80083 14552 నెంబర్లను సంప్రదించాలన్నారు.

సిఆర్‌ఎంటిలతో ఎంఇఒ సమావేశం

ప్రజాశక్తి-ఉదయగిరి : సిఆర్‌ఎంటిలతో ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు సమావేశం నిర్వహించారు. సోమవారం స్థానిక విద్యావనరుల కేంద్రంలో సిఆర్‌ఎంటిలతో స్టూడెంట్ అటెండెన్స్ టీచర్స్ అటెండెన్స్, మనబడి మన భవిష్యత్తు పనులు, డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనంపై అవగాహన కల్పించారు. ఆలాగే పాఠశాలలో ఆర్ఓ ప్లాంట్ రన్నింగ్ రిపైర్స్, స్వర్ణాంధ్ర కార్యక్రమం, బడి బయటి పిల్లల సమాచారం, యు డైస్ ప్లస్, పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులను ఓపెన్ యూనివర్సిటీలో చేర్పించడంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. టాయిలెట్ మెయింటెనెన్స్ ఫండ్, ఎగ్స్, చిక్కిలు సకాలంలో ప్రధానోపాధ్యాయులు ఇండెంట్ పెట్టే విధంగా చూడమని మొదలు విషయాలను సిఆర్‌ఎంటిలకు అనేక అంశాలపై అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు.

వృద్ధుడికి వాకర్ వితరణ

ప్రజాశక్తి-కావలి : స్థానిక శివరామ సుబ్బయ్య గిరిజన కాలనీలో నివాసముంటున్న వృద్ధుడు పోతురాజు అనే పక్షవాత బాధితుడికి సోమవారం ఎ.భాను కుమార్ సహకారంతో వాకర్ వితరణ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ పోతురాజు కొన్ని సంవత్సరాల క్రితం నుంచి అనారోగ్యం కారణంగా మంచానికే పరిమితం కావడం జరిగిందని, ఇటీవల పక్షవాతం కూడా రావడంతో మరింతగా అనారోగ్యం బారిన పడటంతో నడవడానికి కష్టంగా మారిందని తెలిపారు. అతని పరిస్థితిని గుర్తించి నేడు సంయుక్త సేవాసంస్థ ద్వారా దాత భానుకుమార్ సహకారంతో వాకర్ వితరణ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దాత భాను కుమార్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తు ఉన్నామని తెలిపారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణ నివాసి నిరుపేదల పాలిట పెన్నిధి నల్లూరి.రామ్మూర్తి 11వ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు నల్లూరి. మధుబాబు, నల్లూరి. గోపీచంద్ దాతృత్వంతో సోమవారం మండలంలోని ఆముదాలదిన్నె గిరిజన కాలనీలోని గిరిజనులకు దుప్పట్లు, భోజనం ప్యాకెట్లు వితరణ చేశారు. హ్యాపీ సేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్. ఘనిబాషా ఈ సందర్భంగా మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా తమ సంస్థ ద్వారా వారి తండ్రి జ్ఞాపకార్థం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు వారి కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతిఒక్కరూ ఇదే విధంగా పేద ప్రజలకు సాయమందించాలన్నారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి, హ్యాపీ సేవాసంస్థ సలహాదారులు చేపూరు. ప్రభయ్య, షేక్.చాన్‌బాషా, సయ్యద్. నౌషద్ అలీ, సోమిశెట్టి. మాల్యాద్రి, తదితరులు సేవలందించారు.

పెళ్లికానుక అందజేత



ప్రజాశక్తి-ఉదయగిరి : స్థానిక అరుంధతీయ పాలెంకు చెందిన గడ్డం పెద్దన్న కుమార్తె వివాహానికి మన ఫౌండేషన్ చెర్మన్ మన్నేటి వెంకటరెడ్డి సోమవారం రూ.10వేల నగదును పెళ్లికానుకగా అందజేశారు. అదేవిధంగా ఎస్‌టి కాలనీకి చెందిన అశోక్ చెల్లెలు వివాహానికి రూ.10వేలు ఆర్థిక సహాయం పెళ్లి కానుకగా అందజేశారు. మన ఫౌండేషన్ అధినేత టిడిపి రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతీ కుటుంబం తన సొంత కుటుంబంగా భావిస్తున్నానని ఎల్లవేళలా ప్రజాసేవలో ఉంటానన్నారు. అనంతరం ఉపాధి హామీ పథకంలో ఎస్‌టి కాలనీ ప్రజలందరికి వివిధగా పనులు కల్పించేందుకు అధికారులతో మాట్లాడతానని హామీనిచ్చారు. జనసేన రవి, సురేష్, రంతుజాని, మాబాషా, మట్టా రామయ్య, లక్ష్మయ్య, వెంకట్, పెద్దన్న పాల్గొన్నారు.

ఆర్‌డిఒను కలిసిన టిడిపి మహిళా నేతలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు ఆర్‌డిఒగా బాధ్యతలు స్వీకరించిన భూమిరెడ్డి పావనిని టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పులిమి శైలజారెడ్డి సోమవారం ఆర్‌డిఒ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. డివిజన్ పరిధిలో మహిళలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యల పరిష్కారానికి ఆర్‌డిఒ చొరవ చూపాలని, తాము సైతం సహకరిస్తామని తెలిపారు. అధికార కూటమి ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తూ అన్ని పథకాలను మహిళలకు అందజేస్తుందని, ప్రతి ఒక్కరికీ అందేలా చొరవ చూపాలని కోరారు. ఆమెవెంట నాయకులు ఉన్నారు.

కూరగాయల ధరలు తగ్గించాలి

రైతు బజార్‌లో పర్యటించిన సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-కావలి

పండుగ వేళలో కూరగాయల ధరలు విపరీతంగా పెరిగాయని వాటిని తగ్గించి సామాన్యుడిని ఆదుకోవాలని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక రైతుబజార్‌లో సిపిఎం నాయకులు పి.పెంచలయ్య, జి.మధు సూదన్ రావు, వై.కృష్ణమోహన్, పి.తిరుపాలు సందర్శించారు. పెరిగిన కూరగాయల ధరలను మార్కెట్‌లో షాపుల వద్ద అడిగి తెలుసుకున్నారు. అక్కడే మార్కెట్లో ఉన్న ప్రభుత్వ అధికారిని కూడా కలిసి పెరిగిన కారణాలను తెలుసుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కూరగాయల ధరలు పెరిగి నందున ప్రజలు కొని తినలేని పరిస్థితిలో ఉన్నారని ముఖ్యంగా టమాటా

వివరాలు అడిగి తెలుసుకుంటున్న నాయకులు

ధర కేజీ రూ.75, బీన్స్ రూ.110, పందిరి చిక్కుళ్ళు రూ.70, కాకరకాయ రూ.55, బీరకాయ రూ.55, మునక్కాయ రూ.80, కొత్తిమీర ఒక్కకట్ట రూ.40 ఈ ప్రకారం ప్రతీ కూరగాయపై కొంత పెరిగిందన్నారు. పెరిగిన కూరగాయల ధరలు సామాన్య ప్రజలకు చాలా భారమైన విషయమని రైతు బజారులోనే ఈ రేట్లు ఉంటే వార్డులలో, గ్రామాలలో ఉన్న కూరగాయలు అంగళ్లలో ఇంకా ఎక్కువ రేట్లు ఉన్నాయన్నారు. ఒకపక్క నిత్యావసర వస్తువుల ధరలు తిరిగి ప్రజలు ఇప్పటికే ఇబ్బందులు పడుతుంటే మరోపక్క కూరగాయలు ధరలు పెరిగినందున ప్రజలు అయోమయానికి గురవుతున్నారన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు మంచి ప్రభుత్వం అని చెబుతుందని ధరలు అదుపు చేయలేని పరిస్థితిలో ఉందన్నారు. ధరలు పెంచి ప్రజలపై భారాలు మోపుతుంద న్నారు. ఇప్పటికైనా అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం పెరిగిన కూరగాయలు ధరలు తోపాటు నిత్యావసర వస్తువులు ధరలు కూడా తగ్గించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

దారి చూపండి సారూ..

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

తన పోలానికి వెళ్లేందుకు దారి చూపాలని లేబూరు గ్రామానికి చెందిన షేక్ ఇస్మాయిల్ కోరారు. సోమవారం మండల కార్యాలయంలో సిపిఎం నేతలతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఇస్మాయిల్ తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం మీడియాతో ఇస్మాయిల్ మాట్లాడుతూ తనకు లేబూరు గ్రామంలో 2.75 ఎకరాల పొలం గత 30 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని, తన పొలానికి పోవడానికి సర్వహక్కులు కలిగిన బాట ఉందని, అయితే తమ పక్క పొలం రైతు తమకి బాట లేదంటూ

వినతిపత్రం చూపుతున్న బాధితుడు

తమపై దౌర్జన్యానికి పాల్పడుతున్నాడని వాపోయాడు. కావున ఉన్నతాధికారులు స్పందించి తమ పొలానికి పోయే బాటను చూపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, సిఐటియు మండల కార్యదర్శి ఎస్‌కె చాన్‌బాషా, కోనేటి వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డిఒను కలిసిన ఇరిగేషన్ ఇఇ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు ఆర్‌డిఒగా బాధ్యతలు స్వీకరించిన భూమిరెడ్డి పావనిని ఇరిగేషన్ ఇఇ వెంకటేశ్వర్లు తమ సిబ్బంది కలసి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒకు పుష్ప గుచ్ఛం అందజేసి ఇరిగేషన్ శాఖకు సంబంధించిన విషయాలను వారితో మాట్లాడారు.

లైసెన్సులు లేని వారికి కాంట్రాక్టులా..!

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

లైసెన్సులు లేని కాంట్రాక్టర్లకు విద్యుత్ కాంట్రాక్టులు ఇవ్వడం ఏమిటని సిఐటియు మండల అధ్యక్షులు ఎస్‌కె.చాన్‌బాషా ప్రశ్నించారు. సోమవారం కొత్తూరు విద్యుత్ కేంద్రం వద్ద సిపిఎం నేతలతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రయివేటు వ్యక్తులకు విద్యుత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారని, లైసెన్సులు లేని వారికి విద్యుత్ కాంట్రాక్టులు ఇస్తున్నారన్నారు. రైతుల వద్ద అధిక మొత్తంలో ప్రయివేటు వ్యక్తులు దండుకుంటున్నారన్నారు. గతంలో కూడా ఓ ఎఇ కూడా సస్పెండైన దాఖలాలు ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా కొనసాగితే సిపిఎం నాయకత్వంలో విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, కోనేటి వెంకయ్య తదితరులున్నారు.

డిప్యూటీ తహశీల్దారు బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-మర్రిపాడు

మర్రిపాడు మండల డిప్యూటీ తహశీల్దారుగా అనిల్ కుమార్ యాదవ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న డిప్యూటీ తహశీల్దార్ షాదియా బేగం ఉదయగిరికి బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై మర్రిపాడుకు వచ్చారు.

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లి గ్రామానికి చెందిన గ్రామ రెవెన్యూ సహాయకులు సుబ్బులు, అనారోగ్యం కారణంగా వారి కుమారుడు దావీదు(28) విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణంగా ఇటీవల మృతి చెందారు. గ్రామ రెవెన్యూ

ఆర్థికసాయం అందజేస్తున్న తహశీల్దారు స్వప్న

అధికారి ద్వారా సమాచారం తెలుసుకున్న తహశీల్దారు స్వప్న మృతిని కుటుంబ అవసరాల నిమిత్తం తన సొంతంగా రూ.11116 ఆర్థికసాయాన్ని తహశీల్దార్ సోమవారం మృతుని తండ్రికి అందజేశారు.

పూడికతీత పనులు చేపట్టాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు చెరువు మూడో నెంబర్ తూము దక్షిణ కాలువ పూడికతీత పనులు చేపట్టాలని రైతు సంఘం నాయకులు అధికారులను కోరారు. వారు మాట్లాడుతూ తూము కింద నుండి కాశీనాయన ఆశ్రమం వద్ద ఉన్న తూర్పు అన కాలువ మిట్ట కాలువ దక్షిణ కాలువల కింద సుమారు 3వేల ఎకరాల ఆయకట్టు ఉందన్నారు. సుమారు మూడు సంవత్సరాల క్రితం ఇరిగేషన్ అధికారులు ఆత్మకూరు చెరువు కింద పంట కాలువలను పూడికతీత పనులను చేపట్టారని తెలిపారు. ఆ సమయంలో కూడా ఈ కాలువలకు పూడికతీత పనులను చేయలేదన్నారు. అందువల్ల ప్రస్తుతం పూర్తిగా పడిపోయి రేపు చెరువు నిండిన తరువాత సాగునీరు ఈ 3వేల ఎకరాలకు అందే పరిస్థితులు ఇబ్బందికరంగా మారుతాయన్నారు. అందువల్ల ఈ కాలువ కింద ఉన్న ఆయకట్టు రైతులు ఏపి రైతుసంఘం ఆధ్వర్యంలో ఆత్మకూరు ఇరిగేషన్

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారికి పరిస్థితులను వివరిస్తూ ఈ పంట కాలువలను శుభ్రం చేయాల్సింది గా వినతిపత్రం అందించారు. అలా చేయని పక్షంలో ఆత్మకూరు చెరువు ఆయకట్టు కింద సుమారు 3వేల ఎకరాలకు నీరు అందని పరిస్థితి ఏర్పడతాయని రైతులు ఇబ్బందులు పడతార న్నారు. కార్యక్రమంలో ఏపి రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణప్రసాద్, ఆత్మకూరు మండల కమిటీ వెంకటేశ్వర్లు, దోర్నాదుల నరసింహారెడ్డి, క్రాంతి కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

షోరూమ్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

'ఐరా' షోరూమ్ ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

కావలి ఎం.ఎల్.ఎ. కావ్య క్రిష్ణారెడ్డి ఆశీస్సులతో స్థానిక జమునా కాంప్లెక్స్‌లో "ఐ రా" జెంట్స్, లేడీస్, కిడ్స్ షోరూమ్‌ను సోమవారం అధునాతనంగా ప్రారంభించారు. షాపింగ్ కాంప్లెక్స్ అధినేత, పి.ఎ.బి.సి, సెక్రటరీ జిడిడి. దివాకర్, రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ప్రముఖ జ్యోతిష్యులు, విశ్రాంత ఉపాధ్యాయులు వింతా క్రిష్ణారెడ్డి చేతుల మీదుగా విశేష పూజలు చేయించారు. పట్టణంలో ప్రముఖులు పలువురు ఈ దుకాణ ప్రారంభానికి విచ్చేశారు. వారందరిని షోరూమ్‌లోని కొత్త రకమైన మోడల్స్ విశేషంగా ఆకర్షించాయి. ఈ సందర్భంగా షాప్ యజమాని తుమ్మల వంశీ మాట్లాడుతూ సరికొత్త బ్రాండెడ్ రెడీమేడ్ వస్త్రాలు లభిస్తాయన్నారు. దసరా దీపావళి సందర్భంగా కళ్ళు చెదిరే ఆఫర్లతో ఇంటిల్లిపాదిని తమ "ఐరా ఫ్యాషన్స్" ఆకట్టుకుంటాయని, ప్రజలకు అనుకూలమైన ధరలకే మాల్ అందించగలమని ఆయన పిలుపునిచ్చారు.

ప్రజా విజ్ఞప్తులకు పరిష్కారం చూపాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

మూడు వారాలుగా తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా విజ్ఞప్తుల దినోత్సవం సందర్భంగా భూ సమస్యలపై వినతి పత్రాలు అందజేస్తున్నా నేటికీ పరిష్కారం లేదని వెంటనే కలెక్టర్, ఆర్‌డిఒలు స్పందించి సమస్యలను పరిష్కరించాలని రైతు సంఘ నాయకులు కాకు వెంకటయ్య డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి తహశీల్దార్ సుభద్రకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని బిజ్జంపల్లి గ్రామానికి చెందిన పలువురు మైనార్టీలు తమ భూములకు సంబంధించిన సర్వే నెంబర్లకు 1-బి, అడంగల్ వచ్చేలా చూడాలన్నారు. 2003లో ప్రభుత్వం తమకు వ్యవసాయ

మాట్లాడుతున్న కాకు వెంకటయ్య

భూములు కేటాయించిందన్నారు. వాటిని నమ్ముకుని జీవిస్తున్నామన్నారు. ఇటీవల ఆ భూములకు ఆన్‌లైన్‌లో 1- బి అడంగల్ రావడం లేదన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

సీనియర్ అసిస్టెంట్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-అనంతసాగరం

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా కంటే ప్రసాద్‌బాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల కార్యాలయం టైపిస్ట్ శశికళాధర్ శర్మ శాలువాతో సన్మానించారు. పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధింపులు

- కావలి ఉమెన్స్ ఫోర్స్‌ను ఆశ్రయించిన బాధిత విద్యార్థినులు

ప్రజాశక్తి-కావలి

నర్సింగ్ కోర్సును పూర్తి చేసుకున్న విద్యార్థినులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా శ్రీ సాయి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కళాశాల యాజమాన్యం వేధిస్తున్నట్లు కావలి ఉమెన్స్ ఫోర్స్ పేర్కొంది. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్‌డిఒను కలిసిన నేపథ్యంలో వారు ఆయనకు సమస్యను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడేళ్ల కోర్సును పూర్తి చేసుకుని యాజమాన్యం తమ సర్టిఫికెట్లు ఇవ్వకుండా దాదాపు రూ.50వేలు ఇస్తే గానీ సర్టిఫికెట్లు ఇవ్వము అని, ఇంటర్న్‌షిప్ పరీక్ష పెట్టేది లేదని వేధిస్తున్న పరిస్థితిని బాధిత విద్యార్థినులు కావలి ఉమెన్స్ ఫోర్స్‌ను ఆశ్రయించారని తెలిపారు. దాదాపు 35మంది విద్యార్థినులు బాధితులు కాగా శ్రీకాకుళం, అనంతపురం, తుని వంటి సుదూర ప్రాంతాల నుండి వైద్య సేవలపై ఆసక్తితో తల్లిదండ్రులను ఒప్పించి స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఉన్నాయనే ఆశతో తాము నర్సింగ్ కోర్సులో చేరారని, యాజమాన్యం మార్గదర్శకత్వంతో హైదరాబాద్ నగరంలోని వైద్యశాలల్లో ఫెలోషిప్ చేశారని తెలిపారు. వారు రూ.15వేలు జీతంగా ఇవ్వగా శ్రీసాయి యాజమాన్యం తాము జీతంలో రూ.1500 మాత్రమే ఇచ్చేదని, వసతి, భోజనం కోసం తీవ్ర ఇబ్బందులు పడ్డామని, ఇంటర్న్‌షిప్ రాయించి తమ ఒరిజనల్ సర్టిఫికెట్స్‌ను తమకు ఇప్పించేలా సాయం చేయమని వారు ఆర్.డి.ఒ. వంశీకృష్ణకు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం కలెక్టర్‌కు తమగోడు వినిపించేందుకు నెల్లూరు వెళ్లారు. ఔటర్స్ అని, హాస్టల్‌లో తమను ఉండనీయక పోవడంతో రైల్వే స్టేషన్, ఆర్‌టిసి బస్టాప్‌లలో

ఆర్‌డిఒకు మొక్కను ఇస్తున్న కావలి ఉమెన్స్‌ఫోర్స్ సభ్యులు

రాత్రిళ్లు పడుకోవాల్సి వస్తుందని వాపోయారు. ఆడపిల్లలపై అఘాయిత్యాలు జరిగే నేటి పరిస్థితుల్లో భయాందోళనలతో ఉన్నామని, ఆర్‌డిఒ, ఉమెన్ ఫోర్స్‌తో చెప్తూ విద్యార్థినులు కన్నీటి పర్యంతమయ్యారు. అనంతరం ఆర్‌డిఒ విచారించి న్యాయం చేస్తామన్నారు. రాష్ట్రం మొత్తం ఫీజు రీయంబర్స్‌మెంట్ ఆగిపోవడంతో పలు కాలేజీలలో వివిధ కోర్సులు చేస్తున్న విద్యార్థులు ఇలాంటి ఎన్నో అవస్థలు పడుతున్నారు కాబట్టి కలెక్టర్, ఆర్‌డిఒ ఈ విషయాలను తక్షణమే పరిష్కరిస్తూ ప్రభుత్వం ఫీజురీయింబర్స్‌మెంట్ పునరుద్ధరించి, యువతను ఆదుకోవాలని కావలి ఉమెన్ ఫోర్సు డిమాండ్ చేస్తుందన్నారు. ఫోర్స్ సభ్యులు సి.శారద కన్వీనర్, షేక్.ఫాతిమా సెక్రటరీ, టి.సుజాత వైస్ ప్రెసిడెంట్‌లు కోరారు.

ఎంపిడిఒ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-మర్రిపాడు

మర్రిపాడు మండల ఎంపిడిఒగా వై వి నాగేశ్వర ప్రసాద్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న నాగమణి మత్తుకూరుకు బదిలీ కావడంతో ఆమె స్థానంలో ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీలలో భాగంగా మర్రిపాడుకు వచ్చారు. పంచాయతీ కార్యదర్శులు ఆయనను శాలుతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య పనులపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి అంటువ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్, ఫాకింగ్ చేయిస్తూ చర్యలు తీసుకుంటామన్నారు. విధుల్లో అలసత్వం వహించకుండా సమయానికి కార్యాలయాలకు వెళ్లేలా చూసుకోవాలన్నారు.

వైఎస్ఆర్ విగ్రహ ధ్వంసానికి యత్నం

ప్రజాశక్తి-వరికుంటపాడు

వైఎస్ఆర్ విగ్రహానికి చేయి విరిగిన దృశ్యం

మండలంలోని తోటల చెరువుపల్లి గ్రామంలో రహదారి పక్కన ఉన్న మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహం చెయ్యిని గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం మధ్యాహ్నం సమయంలో వైసిపి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రాజగోపాల్ రెడ్డి, పార్టీ అధిష్టానికి సమాచారం అందించినట్లు తెలిపారు. అలాగే స్థానిక పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

In The Court of the III Addl. District Judge : Nellore

E.P. No. 675 / 2020

Arbitration Case No.181/2019

M/s. Shriram City Union Finance Ltd., having its Branch Office at Nellore-2. Rep.by its GPA. Sri **P.Ravindra** - Award-Holder

Vs

1. Kudithipudi Sampoornamma
2. K Venkateswarlu
3. P Penchala Prasad - J.Drs

వేలం ప్రకటన

పై నెంబరున అవార్డు హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు 1వ జె.డి.ఆర్. తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **తే14-10-2024** దిన **ఉదయం 10.30 గంటల** నుండి **సాయంత్రం 5 గంటల** లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాట దారులు ఎవ్వరైనా వేలంపాటలో పాల్గొని పాటపాడుకొనవచ్చును.

SCHEDULE

SPSR Nellore District,Nellore Registration District, Buchireddypalem Sub-District Buchireddypalem Mandal,Vaveru Gram Panchayath and Village Accounts,Survey No.121/B,an extent of Ac.0.10 cents,Survey No.124/A an extent of Ac.1.53 cents,Survey No.124/B an extent of Ac.0.10 cents, and Survey No 126 an extent of Ac.0.72 cents after measurements an extent of Ac.0.75 cents,total extent of Ac.2.45 cents out of that Layout plan Plot No.38,site measuring East to West on Northern Side 69 ft,East to West on Southern side 71.9 ft,North to South on eastern side 44 ft and North to South on Western side 40.3 ft total extent of 329.33 sq yards or 275.25 sq mts., with all easementary rights, **bounded on: East :** Site Sold by Neelisetty Venkateswara Prasad and Others, **West :** 30 ft wide Road, **North :** Plot No.37, **South :** 25 ft wide Road

DHR Value of Rs.15,00,000/-
Field Assistant Value of Rs.20,00,000/-
Market Value of Rs.10,53,856/-

వి.జయరామారావు, బి.ఎ., బి.ఎల్.,
అవార్డు హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

టిడిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోన ఎల్ఆర్‌పల్లి వద్ద అధికార టిడిపి నూతన కార్యాలయాన్ని సోమవారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ, రూరల్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

పూజలు చేస్తున్న నాయకులు

సూచనలతో నాయకులు, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండేలా కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు, ఇక నుంచి టిడిపి అధికారిక, మీడియా సమావేశాలు ఇక్కడి నుండి నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజా రెడ్డి, సుంకర పెంచల చౌదరి, కేత విజయభాస్కర్ రెడ్డి, ఇందూరు రమణారెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ సర్దార్, కౌన్సిలర్లు సూరా భాస్కర్ రెడ్డి, గౌస్ బాషా, గంధల్ల వేణు, మాజీ కౌన్సిలర్ రేష్మ, నాగభూషణమ్మ, మంగమ్మ, మద్దినేని నారాయణ, రబ్బాని, దాసరి మధు తదితరులున్నారు.

ఆర్‌డిఒను కలిసిన రెడ్‌క్రాస్ ప్రతినిధులు

ప్రజాశక్తి-కావలి

బుద్ధి మాంద్యం ఉన్న పిల్లల తల్లిదండ్రులకు జిల్లా రెడ్‌క్రాస్ నిర్వహిస్తున్న మాగుంట సుబ్బరామరెడ్డి మానసిక వికలాంగుల కేంద్రం ఒక వరమని రెడ్‌క్రాస్ జిల్లా రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు, మానసిక వికలాంగుల కేంద్రం బాధ్యులు దాసరి రాజేంద్రప్రసాద్ ఆర్‌డిఒ వంశీకృష్ణకు తెలిపారు. సోమవారం వారు ఆర్‌డిఒను మర్యాద పూర్వకంగా కలసి జ్ఞాపికను బహూకరించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తమ కేంద్రంలో బుద్ధిమాంద్యం, శారీరక వైకల్యం ఉన్న చిన్నారులకు ఉచితంగా ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ, బిహేవియరల్ థెరపీ, సెన్సార్

ఇంటిగ్రేషన్ థెరపీ తదితర వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తకేంద్రం, కాన్సర్ ఆస్పత్రి తదితర 15 ప్రాజెక్టులను నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కావలి శాఖ చైర్మన్, రాష్ట్ర పాలకమండలి సభ్యులు డాకారపు రవిప్రకాష్, స్పాస్టిక్ సెంటర్ ఫిజియోథెరపీ వైద్యులు నవీన్ పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్‌పై అవగాహన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్‌పై సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024 పిఎం ఇంటర్న్‌షిప్ పథకాన్ని ప్రారంభించినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 3వ తేదీ నుండి 13వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి 5మంది విద్యార్థులు కార్యక్రమానికి ఎంపికయ్యారు. సమగ్ర శిక్షణ స్కిల్ డెవలప్‌మెంట్ వారి ఆధ్వర్యంలో టైమ్స్ ప్రొలెర్నింగ్ లిమిటెడ్ తరపున విసి.కార్తీక్, వి.సి.శ్రీను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్.అనంతలక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఒకేషనల్ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు రిటైల్ క్యాషియర్ సబ్జెక్టు గురించి యుగంధర్, వసీమ్, ఇరాన్, బాలాజీ, దివ్యాసాయి విద్యార్థులకు వివరించి తగు సూచనలు అందించారు. రాబోయే 5 సంవత్సరాలలో దేశంలోని స్టాక్ 500 కంపెనీలతో కోటిమంది యువతకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించడమే ఈ స్కిల్ ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు.

ఆర్ఎస్ఆర్‌లో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఫౌండర్ ట్రస్ట్ మెంబర్ రామిరెడ్డి కుమారస్వామి రెడ్డి జ్ఞాపకార్థం ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరం జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్తదాన శిబిరంలో 57 యూనిట్లు రక్తాన్ని దానం చేసినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ కళాశాలలో జరిగిన క్యాంప్ 47వ క్యాంపుఅని, ఇప్పటివరకు కళాశాల విద్యార్థిని విద్యార్థులు 2372 యూనిట్ల రక్తంను దానం చేసినట్లు తెలిపారు. ఈ శిబిరం న్యూ విజన్ బ్లడ్ బ్యాంక్ ఒంగోలు వారి ఆధ్వర్యంలో సవేయు వారి సహాయంతో జరిగినట్లు తెలిపారు. శిబిరంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, బీటెక్ విద్యార్థులు, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

8న ఆటో కార్మికుల సమావేశం

ప్రజాశక్తి-కొడవలూరు

ఈనెల ఎనిమిదో తేదీన సిఐటియు మండల ఆటో కార్మికుల సమావేశం సభ నిర్వహిస్తున్నట్లు సిఐటి మండల కార్యదర్శి తలారి నరసింహులు తెలిపారు. మంగళ వారం సాయంత్రం నాలుగు గంటలకు నార్త్ రాజుపాలెంలోని మసీదు ఎదురుగా ఉన్న ఎఫ్‌సిఐ గోదాంలో సమావేశం జరుగు తుందన్నారు. ఈ సమావేశానికి జిల్లా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అజయ్‌కుమార్ పాల్గొంటారని చెప్పారు. సిఐటియు సభ్యులు, సిపిఎం నాయకులు, అభిమానులు, పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని కోరారు.

మాట్లాడుతున్న వీరి చలపతి

జాలయ్యకు సన్మానం

ప్రజాశక్తి-కొడవలూరు

మండలంలోని నార్త్ రాజుపాలెం పంచాయతీ కార్యదర్శి జాలయ్యను సోమవారం విడవలూరు మాజీ జెడ్‌పిటిసి కొడవలూరు మాజీ జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ వీరి చలపతిరావు ఘనంగా సన్మానించారు. ఈ ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులు ముందుండి తన వంతు సేవలను అందించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అందరూ కలిసిమెలిసి పంచాయతీకి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్యామ్, పంచాయతీ సర్పంచి బొచ్చు సుప్రజ, కొడవలూరు ఎంపీపీ గాలి జ్యోతి, వైసీపీ నాయకులు మాణిక్యరావు, కొండ శ్రీనివాసులు రెడ్డి, బొచ్చు శ్రీనివాసులు, పంచాయతీ సిబ్బంది, వార్డు నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

వినతి పత్రాలను అందజేస్తున్న దృశ్యం

ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

రాష్ట్ర కూటమి ప్రభుత్వం తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని మండలంలోని వలంటరీలు సోమవారం ఎంపీడీఓ, తహశీల్దార్, కమిషనర్లకు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలంటీర్స్ రాష్ట్ర అధ్యక్షులు బాషా, గ్రామ వార్డ్ వాలంటీర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ హుమాయున్ బాషా, నెల్లూరు జిల్లా అధ్యక్షులు రుక్మిణి, ఉపాధ్యక్షులు షేక్ కాలేషా, కార్యదర్శి నాగరాజు, ఆదేశాల మేరకు అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా తమకు ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు ప్రస్తుత ప్రభుత్వం ఇస్తానన్న 10వేల రూపాయలు తక్షణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వైసిపి నాయకులు బలవంతంగా రాజీనామా చేయించాల్సిన వాలంటీర్లను తక్షణమే విధుల్లోకి తీసుకొని, జాబ్ చాటును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

పరిపాలనపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

పంచాయతీ పాలనపై అవగాహన కలిగుండాలని ఎంపిడిఓ వెంకటేశ్వర రావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో పంచాయతీ పాలనపై ప్రజాప్రతినిధులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమా లు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ పంచాయతీ పాలనపై పూర్తి

మాట్లాడుతున్న ఎంపిడిఓ వెంకటేశ్వర రావు

అవగాహన కలిగుం డాలని తెలిపారు. గ్రామ పంచాయ తీల ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లకు పంచాయతీ పాలనపై రెండు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ శిక్షణ కార్యక్రమాలను ప్రజా ప్రతి నిధులు సద్వినియోగం చేసుకోవాలని వెంకటేశ్వర రావు సూచిం చారు. నరుకూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి అజీజ్ గ్రామ పంచాయతీలు చట్టాలు, తీసుకోవాల్సిన నిర్ణయాలు, ఇతర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాపిరెడ్డిపాలెం ఉప సర్పంచ్ సీనయ్య, వార్డు సభ్యులు దద్దోలు మనోహర్, కొత్తపాలెం మాజీ సర్పంచ్ చేవూరు శ్రీనివాసులు, ఉపసర్పంచ్లు వార్డు సభ్యులు, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

విత్తన శుద్ధి తప్పనిసరి

ప్రజాశక్తి-కలువాయి

క్షేత్ర ప్రదర్శనలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు శాస్త్రవేత్త డాక్టర్ డి. విజయ్ కుమార్ నాయక్ చేజర్ల కలువాయి మండలాల్లోని పలు గ్రామాలలో వేస్తున్న మినుము పంటలో విత్తన శుద్ధి కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండు రోజులుగా కురిసిన వర్షాలకు రైతులు మినుము వేస్తున్నారని, రైతులు తప్పనిసరిగా ఒక కేజీ విత్తనానికి 5 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ తో విత్తనశుద్ధి చేయడం వలన రసం పీల్చే పురుగుల నుంచి పంటను 20-30 రోజుల వరకు కాపాడుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా తెల్లదోమ, తామర పురుగులు, పేనుబంక ద్వారా వ్యాపించే వైరస్ తెగులు అయినటువంటి పల్లాకు తెగులు, బొబ్బర తెగులు మొవ్వకుళ్ళు తెగులునుంచి పంటను కాపాడుకోవచ్చు. రక్షణ పంటగా జొన్న లేదా సజ్జను 4-5 వరుసలు పంట చుట్టూ వేసుకోవాలని సూచించారు. విత్తనం మొలకెత్తిన 15-20 రోజులకు పసుపు, నీలంరంగు, జిగురు అట్టలు 15 చొప్పున అమర్చు కోవాలని సూచించారు. ఈప్రాంతంలో ఎక్కువగా విత్తనాలను వేస్తున్నారు. రైతులు తప్పనిసరిగా సర్టిఫికేషన్ చేసిన విత్తనాలనే విత్తుకోవాలని సూచిం చారు.

సంక్షేమ పథకాలు పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

తెలుగుదేశం ప్రభుత్వం దళిత గిరిజన సంక్షేమ పథకాలను తక్షణమే అమలు చేయాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట దళిత, గిరిజనులతో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి తమ సమస్యలను ఏకరువు పెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎస్‌సి,ఎస్‌టి కార్పోరేషన్ ద్వారా అమలుచేసే దళిత గిరిజన సంక్షేమ పథకాలను ఎత్తివేసిందని, ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం వల్ల దళిత గిరిజనులు తీవ్రంగా నష్టపోయారన్నారు. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తియినప్పటికీ ఈ సంక్షేమ పథకాల అమలుకు ఎటువంటి నిర్ణయం తీసుకోలేద

నినాదాలు చేస్తున్న నాయకులు

న్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో భూమి కొనుగోలు పథకం, కళ్యాణ మిత్ర పథకం, నిరుద్యోగులకు వాహనాల కొనుగోలు (ఇన్నోవా కార్లు, ఆటోలు, ట్రాక్టర్లు, వరికోత మిషన్లు) చేసేందుకు రుణ సౌకర్యం , భూమి అభివృద్ధి చేసుకొనేం దుకు లక్ష నుంచి రూ.5 లక్షల వరకు రుణసహాయం చేసిందన్నారు. ఈ పథకాలు అమలు చేసేందుకు టిడిపి ప్రభుత్వం నిర్ణయం తీసుకోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు జాలాది శ్రీనివాసులు, పి.శివయ్య, కోవూరు దాసు, చలంచర్ల మణి, కత్తి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

భూ వివాదం జఠిలం..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

భూ వివాదంలో రెవెన్యూ శాఖ అధికారులు అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి వల్ల సమస్య జఠిలంగా మారింది. ఫలితంగా ఉద్రిక్తతకు దారితీసింది. వివరాల్లోకి వెళితే.. మండలంలోని కోడూరు బిట్ -1 సర్వే నం బర్ 500లో నిశాంత్ రెడ్డి అనే రైతు అదే ప్రాంతంలోని కోర మాండల్ ఆక్వా బయోటెక్ ఇండస్ట్రీస్ ఇండియా లిమిటెడ్ కంపెనీలో 1.50 ఎకరాల భూమిని కొనుగోలు చేశాడు. ఈ మేరకు కంపెనీ ప్రతినిధులు భూమిని నిశాంత్ రెడ్డి పేర రిజిస్ట్రేషన్ కూడా చేశారు. ఈ భూమి తమదంటూ తెలుగు దేశం పార్టీకి చెందిన కొందరు నాయకులు అడ్డుకోవడమే కాకుండా అక్ర మించుకొ నేం దుకు యత్నించారు. ఆక్రమణ యత్నాన్ని అడ్డుకున్న భూ యజమాని నిశాంత్ రెడ్డిపై టీడీపీ నేతలు దౌర్జ న్యా నికి దిగారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు, రె విన్యూ శాఖ అధికారులు ఘటన స్థలికి చేరుకున్నారు. భూమి తమది అంటూ నిశాంత్ రెడ్డిపై దౌర్జన్యానికి పా ల్పడిన తెలుగు తమ్ముళ్ల వద్ద ఈ వివాదాస్పద భూమికి సం బంధించి ఎటువంటి రికార్డులు గానీ, ఆధారాలు లేవు.

ఈ విషయంలో విచారించి చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాల్సిన రెవెన్యూ శాఖ అధికారులు ప ట్టించుకోకపోవడమే కాకుండా భూమికి సంబంధించి ఎ టువంటి ఆధారాలు లేని టీడీపీ నాయకులకు అనుకూలంగా వ్యవహరించిన తీరుపై పట్ల విమర్శలు వినిపిస్తు న్నాయి. “అయితే ఈ భూమి తమదంటూ తెలుగు త మ్ముళ్ళ వద్ద ఉన్న ఒకే ఒక్క ఆధారం టీడీపీ అధికారం లో ఉండడం మాత్రమే” అనేది నిర్వివాదాంశం. దాంతో రెవెన్యూ శాఖ అధికారులు ఈ భూమి వివాదంపై ఎటువంటి చర్యలు తీసుకోకుండానే ఘటనా స్థలం నుంచి చి త్తగించారు. దాంతో ఈ భూ వివాద సమస్య జఠిలంగా మారింది. ఏదేమైనా వివాదాస్పద భూమి విషయంలో రె విన్యూ శాఖ అధికారులు అనుసరిస్తున్న పక్షపాత వైఖరి కోడూరులో ఉద్రిక్తతకు దారితీసింది. ఇప్పటికైనా సం బంధిత శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని భూ వివాద సమస్యకు చెక్ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

శ్రీ రాజరాజేశ్వరిగా కామాక్షితాయి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

జిల్లాలోని ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాల్లో ఒకటైన జొన్నవాడ గ్రామంలో పినాకిని నదీతీరాన కొలువుదీరిన శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఐదవ రోజు శ్రీ రాజరాజేశ్వరి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఇందులో భాగంగా ఉదయం స్వామి అమ్మవార్లకు అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని మండపంలో కొలువుదీర్చి, ప్రత్యేకంగా పూలతో విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. ఉదయం సాయంత్రం ప్రత్యేక నవావరణ పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ప్రజాశక్తి-వింజమూరు

వింజమూరు కొండపై వెలసి ఉన్న వింగి పరమేశ్వరి ఆలయంలో దసరా ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని సోమవారం అన్నపూర్ణ దేవిగా భక్తులు దర్శించుకున్నారు. ఉదయం నుంచి అమ్మ వారికి ప్రత్యేక కార్యక్రమాలు, హోమం నిర్వహించారు. అనంతరం పాల్గొన్న భక్తులందరికీ తీర్థప్రసాదాలు వినియో గించారు. ప్రత్యేక పూల అలంకరణలో అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. సోమవారం ఉభయ దాతలుగా సానా శ్రీనివాసులు రెడ్డి, ఎల్లాల వెంకటకృష్ణారెడ్డి నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా కోలా టాలు, భజన కార్యక్రమాలు జరిగాయి. ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు

గ్రామ దేవత అంకమ్మ తల్లి దేవాలయంలో నవరాత్రులు పురస్కరించుకొని ఐదో రోజు గాజుల అలంకరణలో అంకమ్మ తల్లిని అలంకరించారు. కార్యక్రమంలో అభిషేకం ఉభయకర్తలుగా బెజవాడ గోవర్ధన్ రెడ్డి మల్లీశ్వరి, గాయత్రి అలంకారం దేవల్ల శ్రీనివాసులురెడ్డి, పద్మా ప్రసాదాలు పొట్టేటి రవీంద్రబాబు, రాజ్యలక్ష్మి, పల్లకి సేవ మడపర్తి వేణుగోపాల్, మంజుల లు వ్యవహరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆలయ అర్చకలు కోర్నా గిరి పూజలు నిర్వహించారు.

ఎంపీడీఓగా శ్రీహరి బాధ్యతలు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

బుచ్చిరెడ్డిపాలెం నూతన ఎంపీడీఓగా శ్రీహరి సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆయన బుచ్చిరెడ్డిపాలెం, కోవూరులో విధులు నిర్వహి ం చారు. ఎన్నికల సమయంలో ప్రకాశం జిల్లాకు బదిలీ అయ్యారు. ఎన్నికల అనంతరం బుచ్చిరెడ్డిపాలెంకు తిరిగి వచ్చారు.

అభివృద్ధిపై దృష్టిసారించాలి

ప్రజాశక్తి-విడవలూరు

నూతన ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన నగేష్ కుమారిని వరిణి, రామచంద్రపురం, ఊటుకూరు పెద్దపాలెం సర్పంచ్ భర్త పోలయ్య మర్యాద పూర్వకంగా కలిసి ఘన సన్మానం చేశారు. అభివృద్ధి పట్ల చొరవ తీసుకోవాలని ఎంపీడీఓను కోరారు. దీంతో ఆమె సాను కూలంగా స్పందించారు. కార్యక్రమంలో సర్పం చులు రావెళ్ల మల్లికార్జున్, శీనయ్య, సర్పంచ్ భర్త మేకల పోలయ్య తదితరులు పాల్గొన్నారు.